ప్రజాశక్తి
ఆదివారం 17 సెప్టెంబర్ 2023 5 అనంతపురం

జెడ్పీ చైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోండి

జెడ్పీ చైర్‌పర్సన్‌కు సిఐటియు నాయకుల వినతి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో పని చేస్తున్న కార్మికుల వేతనాల్లో కోతలు విధించి, అక్రమంగా నిధులు కాజేసిన కాంట్రాక్టర్లు ఎల్‌కె.నాయుడు, గోవర్ధన్ రెడ్డిలను బ్లాక్‌లిస్టులో పెట్టి వారిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గిరిజమ్మను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓబులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ బోగస్ పేర్లతో దోచుకున్న కాంట్రాక్టర్లు ఎల్‌కె.నాయుడుపై చర్యలు తీసుకోవాలన్నారు. వారి లైసెన్స్ సీజ్ చేయాలన్నారు. శ్రీరామ్‌రెడ్డి కార్మికులకు రెండు సంవత్సరాలుగా రూ.2500 వేతనాల్లో కోత విధించారన్నారు. 18 నెలలుగా పిఎఫ్, ఇఎస్ఐ కట్టలేదన్నారు. ఈ కాంట్రాక్టర్లపై క్రిమినల్ చర్యలు చేపట్టాలన్నారు. కష్టపడి పని చేసిన కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం వేతనాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్ కోతలు విధించి ఆ డబ్బులు కాజేయడం చట్టపరంగా నేరమన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని నీలకంఠాపురం శ్రీరామ్‌రెడ్డి తాగునీటి పథకంలో పని చేస్తున్న హిందూపురం, మడకశిర డివిజన్‌లలోని కార్మికులకు 5 నెలలుగా వేతనాలు బకాయిపడ్డాయని తెలిపారు. 14, 18 నెలల, పిఎఫ్, ఇఎస్ఐ చెల్లించకపోవడం దుర్మార్గంగా ఉందన్నారు. కాంట్రాక్టర్ కలాం నాయుడు 3 సంవత్సరాలుగా 120 మంది బోగస్ కార్మికులను సృష్టించి ఒక్కొక్కరి పేరు మీద నెలకు రూ.15 వేల చొప్పున చెల్లించినట్లు తప్పుడు లెక్కలు చూపించి ప్రభుత్వం నుంచి దోచుకున్నారని తెలిపారు. తక్షణమే కాంట్రాక్టర్ కలాం నాయుడుపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఆ డబ్బులను రికవరీ చేసి కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందులో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పాత్రపై కూడా విచారణ జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికుల యూనియన్ నాయకులు గిరిధర్, సిద్దు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దా'రుణ'మోసంపై ఫిర్యాదు



అప్పుల వల నుంచి కాపాడాలంటూ వేడుకోలు
పోలీసులను ఆశ్రయిస్తున్న బాధితులు
ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అప్పుల వల నుంచి కాపాడండని బాధితులు పోలీసులను ఆశ్రయించేందుకు సిద్ధమయ్యారు. అమాయక పేదలను వలపన్నీ అప్పుల ఊబిలోకి ట్రాక్టర్ షో రూమ్ యాజమానులు, ఫైనాన్స్ సిబ్బంది దింపారు. ఒక సంస్థకు సంబంధించి 30 మంది అమాయక నిరుపేదలు ఈ అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. ఈ 'రుణ'మోసం నుంచి బయటపడేయాలని పోలీసులను రెండు రోజులుగా ఆశ్రయిస్తున్నారు. అయితే పోలీసుల నుంచి దీనిపై స్పందన అంతంత మాత్రంగానే ఉండటం గమనార్హం.

'ప్రజాశక్తి' కథనంపై కదలిక

'పేదలపై అప్పుల వల' అన్న కథనం ప్రజాశక్తి పత్రికలో ఈ నెల 8వ తేదీన ప్రచురితం అయ్యింది. దీనిపై ఫైనాన్స్ సంస్థ, నిఘా వర్గాలు సైతం దృష్టి సారించాయి. అంతర్గత విచారణ చేపట్టాయి. ఈ విచారణలోనూ అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నట్టు సమాచారం. ఫైనాన్స్ సంస్థ, షోరూమ్ సిబ్బంది కలసి పక్కా ప్రణాళికతో మోసం చేశారన్నది వారి విచారణలో తేలినట్టు తెలుస్తోంది. అత్యంత పేదలు, నిరక్షరాస్యులను గుర్తించి, వారి అమయకత్వాన్ని ఆసరగా చేసుకుని ఈ ప్రణాళిక రచించారు. వారికి కొంత మెత్తాన్ని ముట్టజెప్పి సంతకాలు తీసుకున్నారు. ఆ తరువాత ఈ వాహనాలను వారిపైనున్న రుణాన్ని చెల్లించలేరంటూ వెనక్కు తీసుకుని ఇతర రాష్ట్రాలకు నేరుగా విక్రయించారు.

ఒక్కో ట్రాక్టరను నాలుగు లక్షల రూపాయలకు ఇతర రాష్ట్రాలకు విక్రయించినట్టు సమాచారం. ఈ రకంగా 30 మందికి కలిపి రూ.2.50 కోట్ల వరకు రుణమిచ్చారు. ఆ తరువాత ఈ వాహనాలను ఒక్కోటి నాలుగు లక్షల రూపాయల చొప్పున అమ్మి రూ.1.20 కోట్లు సొమ్ము చేసుకున్నారు. ఈ వాహనాలపై తీసుకున్న అప్పు మాత్రం ఆ పేదలపై అలాగే ఉండిపోయింది. దీంతో దీన్ని చెల్లించాలని ఆ సంస్థ ఒత్తిడి తెస్తోంది. దీంతో ఏమి చేయాలో పాలుపోని స్థితిలో బాధితులున్నారు. తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేయడానికి పోలీసులను ఆశ్రయించేందుకు సిద్ధమయ్యారు. 12 మంది బాధితులు ముందుకొచ్చి శుక్రవారం నాడు పోలీసులను ఆశ్రయించే ప్రయత్నం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్టేషన్ వద్ద పడిగాపులు కాచినా వారి నుంచి స్పందన లేకపోవడంతో మౌనంగా వెనుదిరిగారు.

సబ్సిడీ రణాల్లోనూ ఇదే తరహా మోసం

బలహీనవర్గాలకు ఇచ్చే సబ్సిడీ రుణాల్లోనూ కొంత మంది ఇదే తరహాలో అమాయకులను మోసం చేసినట్టు ఆరోపణలున్నాయి. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చిన రుణాలను ఎస్సీలపై తీసుకుని పెత్తందారుల వద్ద ఉంచుకున్నట్టు తెలుస్తోంది. ఇతర సంస్థల్లోనూ ఇదే తరహా మోసాలతో అమాయకులైన పేదలపై అప్పుల ఊబిలోకి నెట్టేశారు. స్థానికంగానున్న కొంత మంది దళారులు, షోరూమ్ సిబ్బంది కలసి పక్కా ప్రణాళికతో ఈరకమైన మోసాలకు పాల్పడినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపడితే మరింత మంది బాధితులు ముందుకొచ్చే అవకాశాలున్నాయి.

4,989 మందికి కాపునేస్తం

రూ.7.48 కోట్ల లబ్ధి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కాపు నేస్తం మెగా చెక్కును అందిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

జిల్లాలో వైఎస్సార్ కాపు నేస్తం పథకం కింద అర్హులైన 4,989 మంది లబ్ధిదారులకు రూ.7.48 కోట్ల లబ్ధి చేకూరింది. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నుంచి శనివారం వర్చువల్‌గా నాలుగో ఏడాది కాపు నేస్తం పథకం కింద సాయాన్ని ముఖ్యమంత్రి విడుదల చేశారు. అనంతపురం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వరుసగా నాలుగో ఏడాది వైఎస్సార్ కాపు నేస్తం పథకం కింద కాపు, తెలగ, ఒంటరి బలిజ కులాలకు చెందిన మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించిందన్నారు. మహిళల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని చెప్పారు. జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో వైఎస్సార్ కాపు నేస్తం పథకం కింద అర్హులైన 4,989 మంది లబ్ధిదారులకు రూ.7.48 కోట్ల లబ్ధి చేకూరిందని చెప్పారు. మహిళలు ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కాపునేస్తం మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ ప్రమీల, డిఆర్‌ఒ గాయత్రి దేవి, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, ఆర్టీసీ రీజనల్ డైరెక్టర్ మంజుల, డిసిసిబి బ్యాంక్ ఛైర్‌పర్సన్ లిఖిత, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్ పర్సన్ ఉమాదేవి పాల్గొన్నారు.

కరువు మండలాలుగా ప్రకటించాలి

- 19 నుంచి 23 వరకు సచివాలయాల ఎదుట నిరసనలు
- 25 నుంచి మండల కార్యాలయాల ఎదుట ఆందోళన
- ఏపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో తీవ్ర కరువు ఏర్పడిన దృష్ట్యా అన్ని మండలాలనూ కరువు మండలాలుగా ప్రకటించి, సహాయక చర్యలు చేపట్టాలని ఏపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గణేనాయక్ భవన్‌లోని రైతుసంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో గతంలో ఎన్నడూ లేనంతగా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. 9.15 లక్షల ఎకరాలు సాగవాల్సి ఉండగా 6.22 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగు చేశారని తెలిపారు. 59 శాతం రైతులు పంట సాగు చేశారని, 41 శాతం రైతులు పంటలు సాగు చేయలేదన్నారు. సాగు చేసిన పంటలు కూడా వర్షాభావంతో ఎండిపోతున్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. పంట రుణాలు మాఫీ చేయాలన్నారు. పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50 వేలు, విత్తనం వేయని రైతులకు ఎకరాకు రూ.30 వేలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ కార్మికుల జీవనోపాధికి ప్రతి కుటుంబానికీ రూ.25 వేల ఆర్థిక సాయం అందించాలన్నారు. వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ ఇవ్వాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలన్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు గ్రామ సచివాలయల ఎదుట నిరసనలు, 25న తహాశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజారామిరెడ్డి, జిల్లా నాయకులు చెన్నారెడ్డి, మల్లికార్జున, బి.చంద్రశేఖర్ రెడ్డి, నారాయణ రెడ్డి, సూర్యకుమార్, లక్ష్మీదేవి, సువర్ణమ్మ, ఓన్నూరప్ప పాల్గొన్నారు.

బీటెక్ పాఠ్యాంశాల్లో మార్పులు

జెఎన్‌టియు విసి రంగజనార్ధన

ప్రజాశక్తి-అనంతపురం

సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్‌టియు విసి రంగజనార్ధన

జెఎన్‌టియు పరిధిలో ఇంజినీరింగ్ చదివే ప్రతి విద్యార్థి కూడా విజ్ఞాన సముపార్జనతో బయటకు వెళ్లి అభివద్ధి సాధించే విధంగా బీటెక్ పాఠ్యాంశాల్లో సమూల మార్పులు చేస్తున్నట్లు జెఎన్‌టియు ఉపకులపతి రంగజనార్ధన తెలిపారు. అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల కాన్ఫరెన్స్ హాలులో బీటెక్ ప్రోగ్రాం బోర్డ్ అఫ్ స్టడీస్ కామన్ బోర్డ్ మీటింగ్ సమావేశం విసి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటెక్ కోర్సు, స్ట్రక్చర్ రివిజన్ కోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆర్-23 రెగ్యులేషన్స్ గురించి చర్చించామన్నారు. వీటిలో కొంతమేరకు మార్పులుంటాయని తెలిపారు. మైనర్స్ డిగ్రీ, హానర్స్ డిగ్రీలను రెగ్యులర్ డిగ్రీతో పాటు ప్రవేశ పెడుతున్నామని తెలిపారు. ఈ సిలబస్‌లో 5 ప్రొఫెషనల్ ఎలక్టివ్స్, 4 ఓపెన్‌ఎలక్టివ్స్, 5 స్కిల్ ఓరిఎంటెడ్ కోర్సులను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. క్రెడిట్ ట్రాన్స్‌ఫర్ పాలసీని ప్రవేశపెడుతున్నామని తెలిపారు. రెండు సమ్మర్ ఇంటర్న్‌షిప్‌లను రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరం చివరిలో చేయాల్సి ఉందని, వీటికి ఎనిమిది వారాల వ్యవధిని ఇస్తామని తెలిపారు. నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ ప్రాజెక్టు, ఇంటర్న్‌షిప్‌ను సెమిస్టర్ మొత్తం ప్రవేశ పెడుతున్నామని తెలిపారు. వీటితో పాటు ఆడిట్ కోర్సులను పూర్తి చేయ్యాలని తెలిపారు. హానర్స్ డిగ్రీ నమోదు చేసుకోవడానికి రెగ్యులర్ డిగ్రీలో మూడవ సెమిస్టర్ వరకు 7సిజిపిఎ సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. డిగ్రీలో మల్టీపుల్ ఎగ్జిట్ విధానాన్ని ప్రవేశ పెడుతున్నామన్నారు. ఈ సమావేశంలో నాలుగు సంవత్సరాల కోర్సు, స్ట్రక్చర్, మొదటి సంవత్సరం సిలబస్‌ను ఆమోదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యస్‌వి.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఇ.అరుణ కాంతి, డైరెక్టర్లు ఇ.కేశవ రెడ్డి, బి.ఈశ్వర్ రెడ్డి, జివి.సుబ్బారెడ్డి, పద్మ సువర్ణ, బి. దుర్గా ప్రసాద్, విబి.చిత్ర తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం చేరుకున్న నూతన ఎస్పీ అన్బురాజన్

నూతన ఎస్పీ అన్బురాజన్‌కు స్వాగతం పలుకుతున్న జిల్లా పోలీసు అధికారులు

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్న కెకెఎన్.అన్బురాజన్ శనివారం నాడు అనంతపురం చేరుకున్నారు. ఆదివారం నాడు ఈయన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. పోలీసు అతిథి గహంలో నూతన ఎస్పీకి సెబ్ అదనపు ఎస్పీ జి.రామకష్ణ, అనంతపురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి, అనంతపురం రూరల్ డీఎస్పీ బివి.శివారెడ్డి తదితరులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. సిఐలు జాకీర్ హుస్సేన్, ఇందిర, విశ్వనాథ్ చౌదరి, రెడ్డెప్ప, శివరాముడు, ధరణికిశోర్, ప్రతాప్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ తదితరులు ఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రాయదుర్గంలో టిడిపి కాగడాల ప్రదర్శన

ప్రజాశక్తి-రాయదుర్గం

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన రిలేదీక్షలు, నిరసనలు శనివారం కూడా కొనసాగాయి. పలుచోట్ల కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించారు. ఈనేపథ్యంలో రాయదుర్గంలో మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ నుంచి వినాయక కూడలి వరకూ కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45ఏళ్ల ప్రజాసేవలో సుదీర్ఘమైన మచ్చలేని రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టుకు పాల్పడటం దుర్మార్గం అన్నారు. వెంటనే చంద్రబాబును విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం, పట్టణ కన్వీనర్ నాగరాజు, మండల కన్వీనర్ హనుమంత రెడ్డి, హనుమంతు, పార్టీ నాయకులు వెంకటేశులు, మహబూబ్ బాషా, సన్నన్న, ఇనాయత్‌బాషా, భారతి, ప్రశాంతి, సుమలత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయదుర్గంలో కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

పేదల పక్షపాతి సిఎం జగనన్న

మంత్రి ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

ఇంటిపట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

రాష్ట్రంలో పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగనన్న అని మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శెట్టూరు మండల పరిధిలోని అయ్యగార్లపల్లి గ్రామ ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జన్మభూమి కమిటీలు సూచించిన వారికే ఇళ్లు మంజూరయ్యేవన్నారు. అయితే వైసిపి వచ్చాక అర్హులందరికీ స్థలాలతోపాటు ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు మండల వైసీపీ నాయకులు, హౌసింగ్ సిబ్బంది, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి సీఎం జగన్ పెద్దపీట

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

రాష్ట్రంలో ప్రజా ఆరోగ్యానికి సీఎం జగన్ పెద్దపీట వేస్తున్నారని మేయర్ మహమ్మద్ వసీం తెలిపారు. నగరంలోని 24వ డివిజన్ పరిధిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కమిషనర్ భాగ్యలక్ష్మితో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో వైద్యసేవలను ప్రజల ముంగిటకే చేర్చారన్నారు. ఇప్పుడు ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి వాకబు చేసి, ముందస్తుగానే వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 45 రోజుల వ్యవధిలో హెల్త్‌క్యాంపులు, వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ ఓబిరెడ్డి, కార్పొరేటర్ రామాంజినేయులు, ఎంహెచ్‌ఒ గంగాధర్‌రెడ్డి, సచివాలయ ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం మండలం మహిళకు కరపత్రం అందజేస్తున్న వైద్యసిబ్బంది, నాయకులు

'ఆరోగ్య సురక్ష'లో నాయకులు

అనంతపురంలో ఆరోగ్య సురక్షను పరిశీలిస్తున్న మేయర్ వసీం

పెద్దపప్పూరు : మండలంలోని అమ్మలదిన్నె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా అధికారి డాక్టర్ జి.నారాయణస్వామి ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఎ.కళ్యాణ్‌కుమార్, షర్మాస్‌వలి, ఆరోగ్య పర్యవేక్షలు సుధాకర్, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఎంపిపి దాసరి సునీత, జడ్పిటిసి భాస్కర్ తెలిపారు. శనివారం మండలంలోని కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రెడ్డిపల్లి-2 (రేకులకుంట) సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచి నరసమ్మ, ఎంపిటిసి లక్ష్మి, బయప్పరెడ్డి, కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శ్రీహర్ష, వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతలో సినీ నటి కామ్న జెఠ్మలాని సందడి

నగరంలో ఏథర్ షోరూంని ప్రారంభించిన హీరోయిన్

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగరంలో సినీ నటి కామ్న జెఠ్మలాని సందడి చేసింది. స్థానిక కోవూరు నగర్ ఎక్స్‌టెన్షన్‌లోని డి.మార్ట్ ఎదురుగా సర్వీస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఏథర్ షోరూంని కామ్న జెఠ్మలాని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏథర్ బ్యాటరీ వాహనాన్ని ఐఐటి విద్యార్థులు రూపొందించడం గర్వకారణమన్నారు. ప్రజలు ఏథర్ వాహనాన్ని ఆదరించాలని కోరారు. మేనేజింగ్ డైరెక్టర్ నివేదితరెడ్డి మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా స్వదేశీ ఐఐటి విద్యార్థుల నైపుణ్యంతో రూపొందించి పూర్తి విద్యుత్ వాహనం ఏథర్ స్కూటర్ అన్నారు. మొట్టమొదటిగా అల్యూమినియం బాడీ, అల్యూమినియం కేసింగ్ బ్యాటరీతో సురక్షితమైన వాహనంగా తయారైన ఏకైక బ్యాటరీ వాహనం ఏథర్ అన్నారు. ఉన్నతమైన మైలేజీ, ఉన్నతమైన పికప్, సౌకర్యవంతమైన ప్రయాణం కోసం వాహనాన్ని ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. రూ.38 పైసలు ఖర్చుతో కిలోమీటర్ ప్రయాణించవచ్చన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలో ప్రస్తుతం ఏథర్ స్కూటర్ ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. సబ్సిడీ అనంతరం ప్రజలకు ఎక్స్ షోరూం ధర రూ.1.34 లక్షలుగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏథర్ షోరూం జనరల్ మేనేజర్ ఉదయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏథర్ వాహనాన్ని ప్రారంభిస్తున్న సినీ నటి కామ్న జెఠ్మలాని

విద్యార్థులతో సైన్స్ ప్రయోగాలు చేయించాలి : డిఇఒ

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖాధికారి వి.నాగరాజు

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో భాగంగా విద్యార్థులతో సైన్స్ ప్రయోగాలను చేయించాలని జిల్లా విద్యాశాఖ అధికారి వి.నాగరాజు సూచించారు. శనివారం స్థానిక సైన్స్ సెంటర్‌లో ఉన్నత పాఠశాలల్లోని సైన్స్ ఉపాధ్యాయులకు డివిజన్ వారీ నేషనల్ సైన్స్ కాంగ్రెస్‌పై ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ఉపధ్యాయులకు ఇన్ స్పైయర్ మ్యాన్క్ నామినేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఐఎఫ్‌పి ప్యానల్‌తో పాఠాలు బోధించటంలో నైపుణ్యం సాధించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులతో సైన్స్ ప్రదర్శనలకు ఉత్తమమైన ప్రాజెక్టులు తయారు చేయించాలన్నారు. జిల్లా సైన్స్ సెంటర్ అధికారి బాలమురళీకృష్ణ సైన్స్ కార్యక్రమాల్లో జిల్లాను ముందంజలో ఉంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ ఉపాధ్యాయులు మేడా ప్రసాద్, శామ్యూల్ ప్రసాద్, ఆనంద, భాస్కర్‌రెడ్డి, రాము, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

సచివాలయ అధికారులకు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు

శ్మశానవాటికలో కంపచెట్లు తొలగించాలి : సిపిఎం

పుట్లూరు : మండలంలోని బాలాపురం హిందూ శ్మశాన వాటికలో కంపచెట్లను తొలగించాలని కోరుతూ సిపిఎం నాయకులు శనివారం బాలాపురం సచివాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం ఆనయకులు మాట్లాడుతూ బాలాపురం గ్రామంలోని శ్మశానవాటికలో కంప చెట్లు ఏపుగా పెరిగిపోవడంతో దహన సంస్కారాలు చేసేందుకు చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. కావున వెంటనే అధికారులు స్పందించి శ్మశాన వాటికలో కంపచెట్లను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సూరి, రైతుసంఘం మండల కార్యదర్శి జి.వెంకటచౌదరి, మహిళా మండల కార్యదర్శి టి.రేణుక, నాయకులు టి.పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, పృథ్వీ, నాగభూషణం, గురుదేవ్, తదితరులు పాల్గొన్నారు.

వేడుకలకు వినాయక మండపాలు సిద్ధం

నార్పల : వినాయక చవితి వేడుకలకు మండలవ్యాప్తంగా గణేష్ మండపాలు సర్వాంగ సుందరంగా తయారవుతున్నాయి. ముఖ్యంగా మండల కేంద్రంలోని పాత పోలీస్‌స్టేషన్ సమీపంలో, కోటవీధి, గవ్వల వీధి, ఉయ్యాలకుంట, సుల్తాన్‌పేట, చైతన్యకాలనీ తదితర ప్రాంతాల్లో సుమారు 10 నుంచి 15 అడుగుల వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించనున్నట్లు ఆయా మండపాల నిర్వాహకులు తెలిపారు. కాగా వినాయక వేడుకలతోపాటు నిమజ్జనాన్ని శాంతియుతంగా చేసుకోవాలని ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి కోరారు.

In the court of the I Addl. Junior Civil Judge, Ananthapuramu
O.S.No: 503/2022

Between:
R.Jayamma ...plaintiff
V/S
Y.Kristaiah & 5 others ...Defendants

Notice to Defendant.

To
1.Y.Kristaiah S/o Late Y.Musalanna
2.Y.Lakshmi Devi W/o Late Y.Lakshminarayana,
3.Y.Neelakanta S/o Late Y.Lakshminarayana,
4.Y.Nirmala D/o Late Y.Lakshminarayana,
5.Y.Ravi S/o Late Y.Lakshminarayana,
6.Y.Govindu S/o Late Y.Musalanna,
R/o Yerraguntla Village, Garladinne Mandal
పై దావాలోని ప్రతివాదులు మీ హాజరు నిమిత్తము పై కోర్టు వారు 20-09-2023వ తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు పై కనబరచిన కోర్టు నందు ఖుద్దున గానీ, లేక వకీలు ద్వారా హాజరై ఏమైనా ఆక్షేపణలున్నచో తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానము చేయుదురు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
అల్లు.నారాయణప్ప,
అడ్వకేట్, అనంతపురం సెల్:9908616177

In the Court of the Prl District Judge: Ananthapuramu
E.P.No.1016/2022 in O.S.No.46/2017

Between:
Kotalo Lalitha ...Decree Holder
And
1.Nara Mailikarjuna died by Lrs.
2.N.Gangarathana W/o Late.N.Mallikarjuna aged above 65 years.
3.N.Naveenkumar S/o Late Mallikarjuna. Aged 48 years Both are Residing at D.No.5-5-C,
4.Arundhathi W/o Venkatesh, Aged above 48 years R/at D.No.5-5-G-1,
5.K.Rekha D/o Mallikarjuna, aged above 45 years, r/o D.No5-5-C, Of SaiLakshmi Colony, Anantapuramu.
...Judgment Debtors

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా జె.డి.ఆర్స్‌కు చెందిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని కోర్టు వారు వేలం వేయడానికి గాను 03/10/2023వ తేదికి వాయిదా వేసినారు. కావున కొనదలచిన వారు 03/10/2023వ తేదిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై కోర్టు షరతులకు లోబడి వేలం నందు పాల్గొనవచ్చును.

SCHEDULE

The properties situated within the RD and SRD of Anantapuramu and within the limits of Papampeta Village polam of Narayanapuram panchayat: Govt.Dry. S.No.-69 paiki A.C.0.05.509 Plot no.57 or 0.023 Hs. Bounded by: East: Plot No.61. South: Plot of No58. West : road, North : Plot No.56. Admeasuring East-West 60ft or 18.29Mts, North-South 40ft.or 12.19 Mts. total extent:266.66 sq yards.
Ameena Value :Rs.1,20,00,000/-
DHr Value :Rs.1,00,00,000/-

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
B.MALLIKARJUNA
D.Hr Advocate, Ananthapuramu
Cell:9393710155

In the Court of the Hon'ble District Judge: Ananthapuramu
E.P.No.123/2022 in O.S.No.22/2010

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Kadapa Branch. ...Petitioner
V/s
K.Venkata Ramana and others ...Respondants

To,
JDr.2: T.Venkata Seetha Ramaiah, S/o T.Jagan Mohan Rao, M/s. R.S. Fshions, D.No.15/24, Raju Road, Ananthapurar, R/o. H.No.10/219, Upstairs, Adimurthy Nagar, Anantapur.

02వ రెస్పాండెంట్/JDr.2 ఆస్తి వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా జెడిఆర్.2కు చెందిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని కోర్టువారు వేలము వేయడానికి గాను 22-09-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున కొనదలచినవారు 22-09-2023వ తేదిన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టువారి ఎదుట హాజరై కోర్టు షరతులకు లోబడి వేలమునందు పాల్గొనవచ్చును.

SCHEDULE

Anantapuramu District Registration, Anantapuramu Sub Registry, Anantapuramu Town Municipal Corporation area. Drivers Colony (495 to 573) SEG.39, Survey No.448/1, Plot (vacant site), Ward No.28, AC.1.20 Paiki, A.C.0.32.25 Hectors 0.134.
Item: Vacant site Extents 1555.55 Sq.Yards.
Value: Rs.5,00,000/-. Boundaries: North: Road, South: Remaining Plot & House in the same Survey No. East:Road, West:Road. Measurements: East to West: 140 Feet, North to South:100 Feet.
DHr. Value:5,00,000/-
Ameena Value: 24,00,000/-
(By Order of the Court)

Rajasekhar Boyapati
Advocate for DHr.
Anantapuramu, Cell: 9440221213.

కరువుపై స్పందన ఏదీ..?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

జిల్లాలో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 45 మండలాల్లో వర్షాభావం నెలకొంది. ఆగస్టులో వంద సంవత్సరాల్లో ఎప్పుడూ లేనంత తక్కువగా వర్షపాతం నమోదైంది. దాగాపు 80 శాతం వర్షపాతం లోటు ఉంది. ఖరీఫ్ బీపంటల సాగుకు ఈనెల చాలా ప్రధానం. ఈ సమయంలో చినుకు లేకపోవడంతో రైతులు పంటల సాగుపై ఆశలు వదిలేశారు. దీంతో సాగు విస్తీర్ణం కూడా గణనీయంగా పడిపోయింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏడు లక్షల ఎకరాలు బీడుగా ఉంది. 46 శాతం సాగుభూమి బీడుగా ఉంది. జిల్లాలో అత్యధికంగా ఆధారపడి జీవిస్తున్నది వ్యవసాయంపైనే .అటువంటి ఇంత పెద్దఎత్తున పంటలు సాగు చేయకపోవడంతో అటు రైతులు, దీనిపై ఆధారపడి వ్యవసాయ కూలీలకు ఉపాధి, ఆదాయం లేకుండాపోయే పరిసిఽథతి నెలకొంది. ప్రత్యామ్నాయం పంటలైనా వేస్తారని అనుకుని ప్రభుత్వం రిజిస్ట్రేషనను చేసుకొమ్మని చెప్పినా రైతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. పెట్టిన పెట్టుబడి కూడా తిరిగివచ్చే అవకాశం లేనప్పుడు సాగు ఖర్చు ఎందుకు దండగా అని రైతులు మిన్నకుండిపోతున్నారు. ఇటువంటి సమయంలో రైతుల్లో భరోసా కల్పించి ఆదుకుంటామని చెప్పాల్సిన పాలకులు వానల్లాగానే, వారు ముఖం చాటే చేస్తున్నారు. ఈ వారంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లాకు విచ్చేశారు. అధికారులతో సమీక్షలు ఏర్పాటు చేశారు. సాగునీరు, వ్యవసాయ సలహా మండలి సమావేశాలు కలిపి ఏర్పాటు చేశారు. కాని ఈ సమావేశాల్లో ఎక్కడా కూడా కరువు పరిస్థితులపై చర్చించిన దాఖలాల్లేవు. రైతులకు భరోసా కల్పించే విధంగా ఈ సమీక్ష ఏకపోవడం శోచనీయం. దీన్ని బట్టి పాలకులకు కరువుపై ఏ మేరకు స్పందన ఉందన్నది స్పష్టమవుతోంది. ఐఎబి సమావేశంలో తాగునీటి ప్రాధాన్యతనివ్వాలన్న ఒకేఒక్క అంశంపైనే చర్చ సాగింది. ఉన్న నీటిని పంటల రక్షణకు ఏ రకంగా వినియోగించ్చునన్న చర్చ కూడా ఈ సమావేశాల్లో సాగకపోవడం శోచనీయం. వర్షాల పరిస్థితి ఈ రకంగా ఉంటే విద్యుత్ సమస్యతో రైతులు ఇక్కట్లు పడుతున్నారు. వ్యవసాయానికి తొమ్మిది గంటలు కరెంటు ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఆచరణలో సక్రమంగా రావడం లేదు. ఎప్పుడు కరెండు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక రైతులు సతమతమవుతున్నారు. విద్యుత్ శాఖ మంత్రికూడా అయినా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇక్కడ బోరుబావుల కింద పంటలు సాగు చేసుకునే రైతుల సమస్యల గురించి కూడా కనీస ప్రస్తావన చేయకపోవడం గమనార్హం. ఎంతసేపు రాజకీయపరమైన అంశాలపైనే దృష్టి సారిచారు. వ్యవసాయ సలహా మండలి సమావేశంలో 2018 నాటి రేయిన్ గన్లు ఏమయ్యాయన్న దానిపై సాగిన చర్చ ఇప్పుడు పంటలు ఎండుతున్న సమయంలో రక్షించేందుకు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా.. అన్నది చర్చించలేదు. ఆయకట్టు రైతులూ ఇంకో వైపు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా సరిహద్దుల్లో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ పైభాగంలోనున్న కణేకల్, బొమ్మనహల్, విడపనకల్లు మండలాల్లోనే రైతులు సాగునీరు అందక పోసిన నారు ముదిరిపోవడంతో నాట్లు వేయకుండానే వదిలేస్తున్నారు. రైతులు ఇన్ని రకాలు ఇబ్బందులు పడుతుంటే వాటి పరిష్కారానికి మార్గాలేమైనా చూపుతారని ఆశిస్తే అటు వైపు దృష్టియే పాలకులు సారించకపోవడం గమనార్హం. ఇక చంద్రబాబు అరెస్టు చుట్టే రాజకీయాలు నడుస్తున్నాయి. టిడిపి ఆయన అరెస్టుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉంది. దీనికి వ్యతిరేకంగా అధికారపార్టీ నేతలు సైతం కార్యక్రమాలు చేపట్టే పనిలోనున్నారు. ఇద్దరి మధ్యన ప్రజలు తమ సమస్యలపై తాము ఇబ్బందులు పడుతున్నారు.

నిట్టూరులో దారుణం

మతిస్థిమితం లేని వ్యక్తి వీరంగం.. భార్యాభర్తల దారుణహత్య

నియంత్రించే క్రమంలో మతిస్థిమితం లేని వ్యక్తిని కొట్టి చంపిన స్థానికులు

ప్రజాశక్తి-యాడికి

రజక బాలరాజు, సుంకమ్మ (పాతచిత్రాలు)

అనంతపురం జిల్లా యాడికి మండలం నిట్టూరు గ్రామంలో శనివారం వేకువజామున దారుణం చోటు చేసుకుంది. మతిస్థిమితం లేని వ్యక్తి వీరంగం సృష్టించాడు. నిద్రిస్తున్న భార్యాభర్తలపై కత్తితో దాడి చేసి వారిని హత్య చేశాడు. ఈ సమయంలో అతన్ని నియంత్రించే క్రమంలో స్థానికులు అతనిపై దాడి చేయడంతో మతిస్థిమితం లేని వ్యక్తి కూడా అక్కడికక్కడే మరణించాడు. ఒకేసారి ముగ్గురు మృతి చెందడంతో నిట్టూరు గ్రామంలో తీవ్ర కలకలం రేగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... నిట్టూరు గ్రామంలో శనివారం తెల్లవారుజామున ఇంటి వద్ద భార్యాభర్తలు రజక సుంకమ్మ(45), రజక బాలరాజు(50)లు నిద్రిస్తున్నారు. వీరి ఇంటి పక్కనే రజక ప్రసాద్(40) నివసిస్తున్నాడు. గత కొంతకాలంగా ఈయనకు మతిస్థిమితం లేదు. ఈ క్రమంలో శనివారం వేకువజామున ఇంటి వద్ద నిద్రిస్తున్న సుంకమ్మ, బాలరాజుపై మతిస్థిమితం లేని ప్రసాద్ కొడవలితో దాడికి పాల్పడ్డాడు. కొడవలితో విచక్షణా రహితంగా నరకవడంతో భార్యాభర్తలు ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు. హత్య అనంతరం అతను ఆ ఇంటి వద్ద కూర్చొన్నాడు. దీనిని గుర్తించిన స్థానికులు ప్రసాద్‌ను పట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో స్థానికులపైనా ఆయన దాడికి యత్నించాడు. దీంతో ప్రసాద్‌పై స్థానికులు బండరాయితో దాడి చేయడంతో అతను కూడా మరణించాడు. చనిపోయిన భార్యాభర్తలు, మతిస్థిమితం లేని ప్రసాద్‌కు ఎలాంటి గొడవలూ లేవు. ఈ రెండు కుటుంబాలు పక్కపక్కనే నివసిస్తుంటాయి. ఇటీవల ప్రసాద్ భార్య ఇతనితో ఘర్షణ పడి పుటింటికి వెళ్లింది. అప్పటి నుంచి ఇతను ఒంటిరిగా ఉంటున్నాడు. కొంతకాలంగా ఇతను మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిలా ప్రవర్తిస్తున్నాడు. ఈ క్రమంలోనే తన పక్కంటి వారిపై దాడి చేసి హత్య చేయడం జరిగింది. మతులు బాలరాజు, సుంకమ్మలకు వివాహితులైన ముగ్గురు ఆడపిల్లలు, వివాహం కాని కుమారుడు ఉన్నారు. ప్రసాద్‌కు ఇద్దరు కుమారులు ఉన్నారు. సంఘటన స్థలాన్ని తాడిపత్రి డీఎస్పీ గంగయ్య, ఎస్ఐ అంబటి గురుప్రసాద్‌రెడ్డిలు పరిశీలించారు. మతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-గుత్తి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని చెట్నేపల్లి వద్ద రూ.85 లక్షలు నిధులతో నూతనంగా నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే వైవిఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగానికి సిఎం జగన్ పెద్దపీట వేశారన్నారు. ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకోవడానికి జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినట్లు చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వైద్యులు, సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబి, వైస్ ఛైర్‌పర్సన్లు బి.పద్మలత, బి.వరలక్ష్మి, ఎంపిపి జి.విశాలాక్షి, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ సి.సునీలాయాదవ్, డిపిఎంఒ చెన్నకేశవులు, కమిషనర్ జి.శ్రీనివాసులు, వైద్యులు దివ్యాణి, బిందు భార్గవి, వైసిపి సీనియర్ నాయకులు బి.శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు డి.హుస్సేన్‌పీరా, జి.గోవర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు బేడల వెంకటరాముడు, కె.మధుసూదన్‌రెడ్డి, బి.రాజకుమార్‌రెడ్డి, గురు ప్రసాద్ యాదవ్, కౌన్సిలర్లు రూతమ్మ, వరద, వాల్మీకి శివ, ఫారూఖ్, నజీర్, కోఆప్షన్ సభ్యుడు మైనుద్దీన్, సర్పంచులు బేడల లక్ష్మీదేవి, ఎ.వెంకటేష్, యు.రామలింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

జనసేన జిల్లా కార్యదర్శి గౌతమ్‌కుమార్

ప్రజాశక్తి-ఉరవకొండ

విలేకరులతో మాట్లాడుతున్న జనసేన జిల్లా కార్యదర్శి గౌతమ్‌కుమార్

రానున్న ఎన్నికల్లో జనసేన, టీడీపీ కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తామని జనసేన అధినే పవన్‌కళ్యాణ్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గౌతమ్‌కుమార్ తెలిపారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచక, అవినీతి పాలన అంతమొందించాలంటే అన్ని పార్టీలు కలిసి పోటీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వ్యతిరేకత ఓటు చీలకుండా వచ్చే ఎన్నికల్లో వైసీపీ అధ్ణపాతాళానికి తొక్కేందుకు పవన్‌కళ్యాణ్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారన్నారు. ఆయన నిర్ణయంతో కంగుతిన్న జగన్‌రెడ్డి, వైసీపీ నాయకులు చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా, రాజకీయాలు చూడకుండా కష్టకాలంలో ఉన్న చంద్రబాబు కుటుంబానికి, టీడీపీ క్షేత్ర స్థాయి కార్యకర్తలకు బరోసా ఇచ్చే విధంగా పవన్‌కళ్యాణ్ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. ఆయన గొప్ప వ్యక్తిత్వాన్ని ప్రజలు హర్షిస్తున్నారని తెలిపారు. పవన్‌కళ్యాణ్ వ్యూహాలు, నిర్ణయాలను క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లి బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి గౌతమ్‌కుమార్, వజ్రకరూరు, బెలుగుప్ప మండలాల అధ్యక్షులు చంద్రశేఖర్, కేశవ, కాసంశెట్టి సుధీర్, నాయకులు దేవేంద్ర, రాజేష్, రమేష్, హరిశంకర్‌నాయక్, సూర్యానాయక్, కుమార్, మణికుమార్, రూపేష్, బోగేష్, ప్రియతమ, చందు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభం

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రి రూరల్ : మండల పరిధిలోని గంగాదేవి పల్లి పంచాయతీలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమణమ్మ, వైసీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరరెడ్డి, సర్పంచు హనుమంతురెడ్డి, ఆలూరు రామేశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ మునివేల్, పిఆర్‌డి రజనీకాంత్‌రెడ్డి, పలువురు అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప మండల వైసిపి కన్వీనర్‌గా మచ్చప్ప

బెలుగుప్ప: మండల వైసిపి కన్వీనర్‌గా విరుపాపల్లి గ్రామానికి చెందిన బోయ మచ్చప్పను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తల సమన్వయనంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. అంతేగాకుండా కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు ముందుంటానన్నారు. తన పదవికి సహరించిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

20న పివికెకెలో జాబ్‌మేళా

అనంతపురం : స్థానిక రుద్రంపేటలోని పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 20వ తేదీన 24X7.ఏఐ సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళాకు ఏదైనా డిగ్రీ, బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులు పాల్గొనవచ్చున్నారు. ఇంటర్వ్యూ ప్రక్రియలో భాగంగా హెచ్ఆర్ ఇంటర్వ్యూ, ఆన్‌లైన్ ఆప్టిట్యూడ్ పరీక్ష నిర్వహించి ఎంపికైన అభ్యర్థులను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా నియమించినున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రశాంతంగా పండుగ చేసుకోవాలి : సిఐ

మాట్లాడుతున్న సిఐ ఆర్.ప్రతాప్‌రెడ్డి

అనంతపురం క్రైం : నగరంలో వినాయక చవితి పండుగలను ప్రశాంతంగా చేసుకోవాలని సిఐ ఆర్.ప్రతాప్‌రెడ్డి సూచించారు. శనివారం అనంతరం 4వ పట్టణ పరిధిలోని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో అనంతపురం నాలుగో పట్టణ సిఐ ఆర్ ప్రతాప్ రెడ్డి గారు వినాయక చవితి పండుగ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులకు పలు సూచనలు ఇవ్వడం అయినది అందుకు అనుగుణంగా నడుచుకొన వలసిందిగా వారికి విజ్ఞప్తి చేసినారు ఈ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అందరూ సహకరించవలసిందిగా కోరడమైన

రాష్ట్ర మహాసభల పోస్టర్లు విడుదల

పుట్లూరు : మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్‌లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్లను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్య.కా.సం జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి డి.పెద్దయ్య మాట్లాడుతూ ఈ మహాసభల్లో వ్యవసాయ కార్మిక, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలు, మైనార్టీల సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు సి.పెద్దిరాజు, మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, పెద్దన్న, చిన్నగప్ప, దేవరాజు, పెద్దకొండయ్య, నల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ స్ప్రేయింగ్‌పై అవగాహన

ఆత్మకూరు : మండలంలోని సనప గ్రామంలో డ్రోన్ స్ప్రేయింగ్‌పై రేకులకుంట వ్యవసాయ క్షేత్రం ప్రధాన శాస్త్రవేత్తలు శనివారం అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా డ్రోన్ ద్వారా పిచికారీ చేసే విధానం, ఉపయోగాలు, చేసే పద్ధతి వంటి విషయాలను కూలంకుషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రేకులకుంట పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ రాధిక, డాక్టర్ సహదేవరెడ్డి, డాక్టర్ పవన్, అనంతపురం ఎడిఎ ఎం.రవి ఎఒ సుచరిత, ఆర్‌బీకే సిబ్బంది రూపేష్, నాగమణి, సనప గ్రామ రైతులు పాల్గొన్నారు.

డ్రోన్‌పై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సిఎం జగన్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఓబులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని ప్రజాస్వామ్య వాదులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ముఖ్యంగా జిఒ.1ను హైకోర్టు రద్దు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా ప్రతిపక్షాలు, ప్రశ్నించే వారిని గృహ నిర్బంధాలు, ముందస్తు అరెస్టులు, 144 సెక్షన్లు పెట్టి అణచివేస్తున్నారని తెలిపారు. అలాగే చంద్రబాబును అరెస్టు చేసినా విధానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు ప్రజాస్వామ్య వాదులు ఐక్యమత్యంగా నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మరొకరికి తీవ్రగాయాలు

మృతిచెందిన మనోజ్‌కుమార్

తాడిపత్రి రూరల్ : ద్విచక్ర వాహనాన్ని ఓ ఐచర్ ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతిచెందాడు. మరో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన రూరల్ పరిధిలోని అనంతపురం-తాడిపత్రి ప్రధాన రహదారిలో తెరన్నపల్లి క్రాస్ వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రూరల్ పరిధిలోని గన్నేవారిపల్లి కాలనీకి చెందిన గోపాల్ కుమారుడు మనోజ్‌కుమార్ (24) తన స్నేహితుడు ఈశ్వర్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై అనంతపురం వెళ్లి తిరిగి వస్తుండగా తాడిపత్రి సమీపంలోకి రాగానే ఒక్కసారిగా ఐచర్ వాహనం ఎదురుగా వచ్చి ఢీకొంది. దీంతో మనోజ్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈశ్వర్ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే గాయపడిన ఈశ్వర్‌ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మనోజ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

గాజులపల్లిలో చోరీ

గుత్తి : మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో తాళం వేసిన ఓ ఇంటిలో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన రైతు నాగాంజనేయులు, లలితమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. వారు అనంతపురంలో చదువుకుంటుండటంతో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇంటికి తాళం వేసి శుక్రవారం పొలంలో వ్యవసాయ పనులకు వెళ్లారు. అయితే రాత్రి ఇంటికి తిరిగి వచ్చిచూడగా ఇంటి తాళాలు తెరచి ఉన్నాయి. దీంతో లోపలికి వెళ్లి చూడగా బీరువా తాళాలు పగులగొట్టి ఐదు తులాల బంగారు నగలు, రూ.10వేలు నగదును దుండగులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. శనివారం బాధితులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

గుత్తి : మండలంలోని కరిడికొండ గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మండల పరిధిలోని అనగానిదొడ్డి గ్రామానికి చెందిన మాధవరెడ్డి, శివారెడ్డి పని నిమిత్తం నంద్యాల జిల్లా డోన్ మండలం తిరునాంపల్లికి ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. కరిడికొండ గ్రామ శివారులో వెళ్తుండగా బైకు వెనక వైపున బస్సు ఢీకొంది. దీంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ఇద్దరూ కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గుత్తి : కర్నూలు జిల్లా తుగ్గలి మండలం పగిడిరాయి గ్రామ సమీపంలో శనివారం ద్విచక్ర వాహనం బోల్తా పడిన ఘటనలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. పగిడిరాయి గ్రామానికి చెందిన గుండుమయ్య బైకులో ఇంటికి వస్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో గాయపడ్డ అతన్ని చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు అతడిని అనంతపురం ఆస్పత్రికి తీసుకెళ్లారు.

బండారు రవికుమార్ అరెస్టు

బుక్కరాయసముద్రం : మండంలోని సిద్ధలాపురం గ్రామంలో ఈనెల 14న ఆత్మహత్యకు పాల్పడిన సాకే నాగరాణి కేసులో బండారు రవికుమార్‌ను శనివారం అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. మృతురాలు సెల్ఫీ వీడియోను ఆధారంగా చేసుకుని డీఎస్పీ వెంకటశివారెడ్డి ఆదేశాల మేరకు రవికుమార్‌ను అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. నిందితుడిని కోర్టుకు హాజరుపరచగా జడ్జి 14 రోజుల రిమాండ్‌కు ఆదేశించినట్లు తెలిపారు.

వైసిపి పట్టణ, మండల అధ్యక్షుల నియామకం

ఉరవకొండ : నియోజకవర్గంలోని ఐదు మండలాలతోపాటు ఉరవకొండ పట్టణ వైసిపి నూతన అధ్యక్షులను నియమిస్తూ శనివారం ఆపార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఉరవకొండ పట్టణ అధ్యక్షుడుగా ఏసీ ఎర్రిస్వామి, రూరల్ అధ్యక్షునిగా ముష్టూరు సుంకన్న, విడపనకల్ మండలానికి బసన్న, వజ్రకరూరు మండలానికి సోమశేఖర్‌రెడ్డి, బెలుగుప్ప మండలానికి మచ్చన్న, కూడేరు మండలానికి బైరెడ్డి రామచంద్రారెడ్డిని నియమించారు.

పార్టీ బలోపేతానికి కృషి

ఉరవకొండలో వైసిపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎంపికైన వైసిపి పట్టణ అధ్యక్షులు ఏసీ.ఎర్రిస్వామి తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, యువజన విభాగం జోనల్ అధ్యక్షులు ప్రణయ్‌రెడ్డితోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

29న చలో కలెక్టరేట్

అనంతపురం కలెక్టరేట్ : మాదిగల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈనెల 29న శ్రీసత్యసాయి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి హెచ్.అక్కులప్ప మాదిగ అన్నారు. ఈమేరకు శనివారం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కాగా శింగనమల నియోజకవర్గం నుంచి గిర్రప్ప, ప్రకాష్ ఎఆర్‌పిఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.రాజు, ఉపాధ్యక్షులు సంపత్, వన్నూరుస్వామి, వెంకటేసు, నాయకులు నాగరాజు, నాగన్న, గంగాధర, తిప్పేస్వామి, శివ, నారాయణస్వామి పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ నేరం



కార్యక్రమంలో మాట్లాడుతున్న హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ

ఉరవకొండ : గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ తెలిపారు. శనివారం ఉరవకొండ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రాంగణంలో గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం-1994) అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీ పురుష నిష్పత్తిలో గణనీయమైన తేడా ఉందన్నారు. స్త్రీల నిష్పత్తి తగ్గడానికి ప్రధాన కారణం మగ పిల్లాడు వారసుడు అనే మూఢనమ్మకం అన్నారు. కావున తల్లిదండ్రులు కూడా పిల్లలందరినీ సమానంగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ గోవిందు, ఆరోగ్య సహాయకులు ఎం.నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాంటిస్సోరీలో మట్టి గణపతుల తయారీ

అనంతపురం : స్థానిక గుత్తి రోడ్డు, సంగమేష్ సర్కిల్‌లో ఉన్న మాంటిస్సోరి విద్యాసంస్థల్లో చిన్నారులు మట్టి గణపతులను తయారు చేశారు. స్వయంగా విద్యార్థులు బంకమట్టి తెచ్చుకుని ప్రకృతి సహజ సిద్ధమైన రంగులను వినియోగించి గణపతులను తయారు చేయడంతోపాటు పరిసర కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సి.సుర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి కె.మాధవి, ప్రిన్సిపాళ్లు రమాదేవి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న మాంటిస్సోరి విద్యార్థులు

వైసిపి ప్రభుత్వానికి పతనం తప్పదు

మాజీమంత్రి పరిటాల సునీత - కొనసాగిన టిడిపి దీక్షలు..కొవ్వొత్తుల ర్యాలీలు

ఆత్మకూరులో మాట్లాడుతున్న మాజీమంత్రి పరిటాల సునీత

ప్రజాశక్తి-ఆత్మకూరు

వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీమంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబుకు తోడుగా కార్యక్రమంలో భాగంగా శనివారం మండలం కేంద్రంలో టిడిపి నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఇందులో భాగంగా నల్లరిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా జైల్లో పెట్టి వైసిపి నాయకులు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమాన్ని పాలనను పక్కన పెట్టి కేవలం ప్రతిపక్ష నాయకులను వేధించేందుకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందన్నారు. ఇవన్నీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ముఖ్యమంత్రికి త్వరలోనే బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ వేణుగోపాల్, దాసు, అక్కులన్న, కందల ఓబుళపతి, పూల ఓబులపతి, వలి, మనోరంజన్, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కలెక్టరేట్ : సిఎం జగన్ దుర్మార్గ చర్యలను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పిలుపునిచ్చారు. శనివారం బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటానికి మేము సైతం పేరుతో కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న రిలే దీక్షలు నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే రీతిలో సిఎం జగన్ చర్యలు ఉన్నాయన్నారు. వీటిని ప్రపంచవ్యాప్తంగా ప్రజలంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నారని తెలిపారు. అనంతరం సేవ్ డెమోక్రసీ ఇన్ ఏపీ పేరుతో రాష్ట్రపతి, ప్రధానమంత్రికి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తర్వాత సీనియర్ నాయకులు గడ్డం సుబ్రమణ్యం నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవళ్ల మురళి, వడ్డే సరళ, టిఎన్‌టియుసి అధ్యక్షుడు పూల బాషా, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం నాగభూషణం, దళవాయి రమాదేవి, మాజీ కోఆప్షన్ మెంబర్ షరీన, కె రంగనాథ్, కుళ్లాయప్ప, శీనా నాయక్, ఎన్ రామాంజనేయులు, మారెన్న, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, డాక్టర్ లక్ష్మీప్రసాద్, సున్నం శ్రీనివాసులు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఉరవకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయం పక్కన కూడేరు మండల టిడిపి నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 4వ రోజు శనివారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ప్రజ సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. అధికార దాహంతో సిఎం జగన్ అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారన్నారు. దీక్షలకు సిపిఐ నాయకులు సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, మండల కన్వీనర్ మురళి, మాజీ ఎంపిపి బ్రహ్మయ్య, నాయకులు అంజినీరెడ్డి, రామాంజనేయులు, ఓబులురెడ్డి, సిపిఐ నాయకులు చిన్నరాయుడు, సుల్తాన్, శ్రీరాములు, మహిళా సమాఖ్య నాయకురాలు వన్నూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికిరాజీనాచేయాలి

శింగనమల : చంద్రబాబు రిమాండ్‌ను నిరసిస్తూ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ సమీపంలో టిడిపి నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం కూడా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం మాజీ జెడ్పిటిసి రామలింగారెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు, జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, బుక్కరాయసముద్రం మండల కన్వీనర్ అశోక్, టిడిపి సీనియర్ నాయకులు జిలాన్‌బాషా, రైతు విభాగం నాయకుడు వెంకటేశ్వర్‌నాయుడు, నార్పల మండల కన్వీనర్ ఎరినాగప్ప, గార్లదిన్నె మండల కన్వీనర్ పాండు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి అఖండ మెజార్టీతో విజయం సాధించడం తథ్యమని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతురాయచౌదరి ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ చేపట్టిన రిలేదీక్షలు శనివారం కూడా కొనసాగాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్ని కుట్రలు, కుంతంత్రాలు వేసి అక్రమ అరెస్టులకు పాల్పడినా టిడిపి విజయాన్ని ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో కంబదూరు మండల అధ్యక్షులు శివన్న, నాయకులు మోరేపల్లి మల్లికార్జున, ఉన్నం మారుతీ, రామ్మోహన్‌చౌదరి, వైపీ.రమేష్, శ్రీనివాసరెడ్డి, గోళ్ల వెంకటేశులు, శివన్న తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంలో సంతకాల సేకరణను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి



ఉరవకొండలో దీక్షలు చేస్తున్న టిడిపి, సిపిఐ నాయకులు



కళ్యాణదుర్గం నిరసనలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతురాయచౌదరి

ఎస్సీ వర్గీకరణ చేయాల్సిందే..

ప్రజాశక్తి-రాయదుర్గం

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ పిలుపుమేరకు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన రిలేదీక్షలు శనివారం రెండోరోజుకు చేరుకున్నాయి. ఈనెల 18 నుంచి 22 వరకూ నిర్వహించనున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ హరిగోపాల్, నాయకులు గోవిందు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిఆర్.పెన్నప్ప, గుమ్మఘట్ట మండల గౌరవాధ్యక్షుడు తిప్పేస్వామి, డి.హీరేహాళ్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్, రాయదుర్గం మండల ప్రధాన కార్యదర్శి కోటి, వన్నూరప్ప, వన్నూరుస్వామి, రాము, మనోహర్, కణేకల్ మండల నాయకులు శివ పాల్గొన్నారు.

రాయదుర్గంలో దీక్షలు చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

పెద్దపప్పూరు : ఎస్సీ వర్గీకరణ డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం కూడా కొనసాగాయి. దీక్షకు ఏపీ చేనేత కార్మిక సంఘం తాలూకా అధ్యక్షుడు చింతా పురుషోత్తం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సిఎస్ మండల అధ్యక్షులు కంబగిరి మాదిగ, ఎంఎస్‌సి నాయకులు టి.ఆదినారాయణ మాదిగ, జూటూరు వై.బాల సుబ్బరాయుడు, గార్లదిన్నె ఆదినారాయణ, సుబ్బరాయుడు, దిమ్మగుడి ముత్యాలు, ఎక్కులూరు రంగనాయకులు, గార్లదిన్నె శివ, చాగల్లు తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సమాజాన్ని పట్టి పీడిస్తున్న మానవ అక్రమ రవాణా నిర్మూలించాలని, బాల్య వివాహాలు అరికట్టాలని, బాల కార్మిక వ్యవస్థ రూపుమాపాలని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ దివాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శశాంకమౌళి, రెడ్స్ సంస్థ అధినేత్రి భానుజా పిలుపునిచ్చారు. శనివారం ఆర్ట్స్ కళాశాలలో రెడ్స్ సంస్థ, ఆర్ట్స్ కళాశాల ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ అనే అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు.

మట్టి వినాయకుడినే పూజిద్దాం

వినాయక చవితి సందర్భంగా అందరూ మట్టి వినాయకుడిని మాత్రమే పూజించాలని, పర్యావరణాన్ని కాపాడుకుందామని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు మట్టి వినాయకుడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు జయలక్ష్మి, విష్ణుప్రియ, సోమశేఖర్, బాలాజీనాయక్, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి, విద్యార్థులు గౌతమ్, మనోజ్, ఆజామ్, నవీన్, సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

నేడు గ్రూప్ -1 విజేతలకు అభినందన సభ

అనంతపురం : ఇటీవల విడుదలైన గ్రూప్-1ఫలితాల్లో విజేతలుగా నిలిచిన అభ్యర్థులను ఆదివారం సన్మానించనున్నట్లు ఫర్ ద సొసైటీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పోతుల రాధాక్రిష్ణ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రాయలసీమ వ్యాప్తంగా దాదాపు 26మంది అభ్యర్థులు గ్రూప్-1 పోస్టులు సాధించినట్లు తెలిపారు. ఎంతో కష్టపడి ఉద్యోగాలను సాధించిన వీరు ప్రజా సేవలోకి అడుగు పెట్టి సేవ చేయాలని కోరారు. అలాంటి వారిని సన్మానించడం గొప్ప విషయమన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు అనంతపురంలోని మాసినేని గ్రాండ్ హోటల్‌లో నిర్వహించనున్న ఈ సన్మాన కార్యక్రమానికి విశ్రాంత ఐఎఎస్ అధికారి వాడ్రేవు చిన వీరభద్రుడు, ఎస్‌కె.యూనివర్సిటీ రిజిస్ట్రార్ లక్ష్మయ్య, నంద్యాల అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.

అన్నదానం చేస్తున్న దృశ్యం

పెద్దాసుపత్రి వద్ద అన్నదానం

అనంతపురం : నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ ట్రస్టు సభ్యులు నబీరసూల్ సతీమణి హాజీ మెహరున్నీసా జయంతి సందర్భంగా కుమారుడు, కుమార్తెలు అన్నదానానికి సహకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నబీరసూల్, సుబ్రమణ్యం, ఓబులపతి, కిష్టప్ప, రవికుమార్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.